# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి ...

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శుక్రవారం 8 నవంబర్ 2024 పేజీలు : 9







# సన్నాలకు రూ.500 బోనస్

- ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2320, సాధారణ ధాన్యానికి 2300లు ధర
- వడ్లు కొనుగోలు చేసేందుకు జిల్లాలో 39 కేంద్రాల ఏర్పాటు
- అవసరమైన చోట సత్వరమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశం
- ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని రకాల చర్యలు
- అధికారులతో సమిక్షా సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : ఈ సీజన్ లో రైతులు పండించిన సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా (బోనస్ కింద) రూ.500లు చెల్లించేందుకు నిర్ణయించిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. కాగా జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయమై గురువారం నాడు కలెక్టరేట్‌లో 2024-25 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమిక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## బండ్లగూడలో

# వసూళ్ల దందా..






గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో కార్పొ రేటర్లు, మహిళా కార్పొరేటర్‌ల భర్తల వసూళ్ల దందా రోజురోజుకు పెచ్చుమీరిపోతుంది. కార్పోరేషన్ పరి ధిలో సామాన్యుడు ఇళ్లు కట్టుకోవాలంటే అందరి చేతులు తడపాల్సిందే అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేటర్ల దందా తీరు అందరినీ బెంబేలెత్తిస్తుంది. వసూళ్ల దందా రోజురోజుకు పెట్రేగిపోవడంతో సామాన్యుడు ఆ నిర్మా ణం కట్టలేక, అడిగింది ఇచ్చుకోలేక ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. మిగతా 2లో




# ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యం

- స్వచ్ఛమైన ఎన్నికల కోసం నూతన మార్గదర్శకాలు
- జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమత్ అలీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా స్వచ్ఛమైన, పవిత్రమైన ఎన్నికలను నిర్వహించేందుకు జాతీయ ఎలక్షన్ కమిషన్ గత అనుభవాలను అనుసరించి ఎప్పటికప్పుడు నూతన మార్గదర్శకాలను రూపొందిస్తుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమ్మత్ అలీ అన్నారు. గురువారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా విసి హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మల్కాజిగిరి నియోజకవర్గ ఎంఎల్‌ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టరు గౌతం పోట్రూ, మరియు జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమ్మత్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా, రహమ్మత్ అలీ మాట్లాడుతూ... మిగతా 3లో


## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు

# సమగ్ర ఇంటింటి సర్వే ...



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరి చేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురు వారం పూ డూరు మండలం చెంచుపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజ కీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 3లో





సూర్య
www.suryaa.com

శుక్రవారం
8 నవంబర్ 2024

# అక్కమ్మ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేలా చర్యలు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామ మండలం నర్సప్పగూడ అక్కమ్మ చెరువులో చేపపిల్లల విడుదల కార్యక్రమం
- హాజరైన అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయన్న
- ఘనంగా స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, మత్స్యకారుల సంఘ సభ్యులు
- అక్కమ్మ చెరువులో **66** వేల చేపపిల్లల విడుదల
- జిల్లాలో అతిపెద్ద చెరువుల్లో అక్కమ్మ చెరువు రెండవదిగా గుర్తింపు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): నర్సప్పగూడ గ్రామ సమీపంలోని అక్కమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అక్కమ్మ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలోని అక్కమ్మ చెరువులో గురువారం నర్సప్పగూడ మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేస్తున్న ఉచిత చేపపిల్లల విడుదల కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయన్నలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు గ్రామ మాజీ సర్పంచ్ కావలి కృషణ, మత్స్యకారుల సంఘం సభ్యులు పుష్పగుచ్ఛాన్ని అందిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కమ్మ చెరువులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయన్నలతో కలిసి ఉచిత చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో 100 శాతం రాయితీపై చేపపిల్లలను పంపిణీ చేస్తున్నదని, అలాగే మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తుందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో పేరుగాంచిన పెద్ద చెరువుల్లో అక్కమ్మ చెరువు రెండవదిగా గుర్తింపు పొందినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ చెరువులో కాంగ్రెస్ ప్రభుత్వం100% శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్న 66వేల చేపపిల్లలను వదిలామన్నారు.ఈ అక్కమ్మ చెరువును ఇక ముందు మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటామని సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా మత్స్యకారుల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుల,మత, వర్గ ప్రాంతీయ విభేదం లేకుండా సబ్బండ వర్గాలకు చేయూతనందిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యంగా పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేస్తుందన్నదని వీర్లపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ నర్సింహ్మా, మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు బైరామోని మల్లేష్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, నర్సప్పగూడ మత్స్యసహకార సంఘం సభ్యులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే స్టిక్కరింగ్‌ను పరిశీలించిన ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 07): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపడుతున్న సమగ్ర కులగణన, ఇంటింటి కుటుంబసర్వేకు సంబంధించి ఈనెల 6నుండి సర్వే స్టిక్కరింగ్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నది. కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి చేపడుతున్న స్టిక్కరింగ్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సర్వే నోడల్ అధికారిణి కుసుమమాధూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు తమకు కేటాయించబడ్డ జాబితా ప్రకారం ఇంటింటికి తిరిగి స్టిక్కరింగ్‌ను పూర్తిచేయాలని ఈనెల 9నుండి సర్వే పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎన్యుమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కరింగ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మాడ్గుల మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్నది. ఈనెల 6న ప్రారంభమైన సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు గ్రామాలలో ఇంటింటికి తిరిగి స్టిక్కరింగ్ చేస్తున్నారు. ఈమేరకు గురువారం మాడ్గుల మండలం నల్లజెర్వు, బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, కాశగూడెం, అవురుపల్లి గ్రామాలలో స్టిక్కరింగ్‌ను ఎంపిడిఓ పద్మావతి పరిశీలించి న్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ రెండురోజుల్లో స్టిక్కరింగ్ ప్రక్రియ ముగుస్తుందని, ఈ నెల9 నుండి సర్వే లో ప్రజల నుండి పూర్తి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, పంచాయతి కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులతో కూడిన ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# సన్నాలకు రూ.500 బోనస్

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సమావేశంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వీలుగా ఇప్పటి వరకు 39 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి రూ. 2320/-లుగా, సాధారణ రకానికి రూ.2300/-లు నిర్ణయించినట్లుగా పేర్కొన్న కలెక్టర్... సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా తబ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అవసరమైన గన్ని బ్యాగులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏ రోజు ధ్యానం అదే రోజు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ సంగీత, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దీన్, డిసిసిఓ సుధాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడలో వసూళ్ల దందా

***మొదటిపేజీ తరువాయి...*** కార్పో రేషన్ పరిధిలోని ఒక వార్డులో ఓ సామాన్యుడు 208 గజాలలో టీఎస్ బిపాస్ నిబంధనల ప్రకారం రూ.5,23,601.93 లక్షలను కార్పోరేషన్ అధికారులకు ఆన్‌లైన్ చెల్లించారు. అనంతరం కింది స్థాయి అధికారులకు చేతులు తడిపి నిర్మాణం చేపడుతున్నాడు. ఆ నిర్మాణం పనులను ప్రారంభించగానే ఆ వార్డు కార్పొరేటర్ భర్త నిర్మాణ పనులను నిలిపివేయాలని తనకు రూ.1.5 లక్షలను ముట్టజెప్పాలని, లేని పక్షంలో నిర్మాణ పనులను అడ్డుకుంటామని నిర్మాణదారున్ని సదరు కార్పొరేటర్ బెదిరించాడు. అతనికి ఏమి చేయాలో తోచక కార్పొరేటర్ భర్త కాళ్లా, వేళ్లా పడి అన్ని డబ్బులు తాను కట్టలేనని రూ.20 వేలు ఇస్తానని బతిమిలాడాడు. రూ.1,50 లక్షలకు ఒక్క రూపాయి తగ్గినా నిర్మాణాన్ని ఎలా పూర్తి చేస్తావో చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని సదరు నిర్మాణదారుడు ఆవేదన చెందాడు. చివరకు ఏం చేయాలో తెలియక సూర్య దినపత్రిక ప్రతినిధిని కలిసి తన గోడును వెళ్లగక్కాడు. ఇలా కార్పోరేషన్ పరిధిలోని ప్రతి వార్డులో ఇదే పరిస్థితి కొనసాగుతుందని స్థానికులు అంటున్నారు. కార్పొరేటర్లు, కార్పొరేటర్ భర్తలకు నిర్మాణదారులు అడిగినంత చెల్లించలేకపోతే ఆ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి పనులను అడ్డుకుంటున్నారు. నిర్మాణదారులు దిక్కుతోచక కార్పొరేటర్లు అడిగినంత ముట్టజెప్పి తమ పనులను కానిచ్చుకుంటున్నారు. ఇలా కార్పొరేటర్లు, మహిళా కార్పొరేటర్ల భర్తల ఆగడాలు దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని ఉన్నతాధికారులు అరికట్టి తమను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 07) : షాద్‌నగర్ పట్టణానికి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ కానుగు అనంతయ్య ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గాను రూ.25 వేల విరాళాన్ని అందించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ నిర్వాహకుడు కక్కునూరి వెంకటేష్ గుప్తకు తన విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, మత్స్యకారుల జాతీయ కార్యవర్గ సభ్యుడు పిల్లి యాదయ్య, నరహరి, శేఖర్, టిజి మోహన్, అందె రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి విజప్తి
- నార్సింగి మున్సిపాలిటీలో అకస్మిక తనిఖీ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేటలో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ నారాయణ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా ఉండే ఓ అపార్ట్మెంట్‌లో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్‌ను సర్వేకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ ను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్ కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఆర్థిక, సామాజిక,రాజకీయ, విద్య, ఉపాధి,కులవివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ అన్నారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆయా ఇళ్లను సందర్శించి ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నార్సింగి మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 07): నేడు 11 కె.వి పీడర్ లపై చెట్ల కొమ్మలు కత్తిరించడం వల్ల విద్యుత్ సరఫరా ఆగిపోతుందని ఏ ఈ వెంకటయ్య వెల్లడించారు. విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు బడంగ్పేట్ జంక్షన్ లో ఏసీ బోస్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, సాయి కృపా నగర్, పోస్ట్ కాలనీ, జై భారత్ నగర్ కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, తిరుమల నగర్, శ్రీ దత్తా నగర్, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు అదేవిధంగా 11 కెవి విరాట్ నగర్ రెండు గంటల నుండి మూడు గంటల వరకు లక్ష్మీ ఎంక్లేవ్, విరాట్ నగర్,గ్రీన్ ఎస్టేట్ మారుతి నగర్, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, బిజెపి క్వార్టర్స్, సాయి సామ్రాట్ నగర్, సాయి గణేష్ నగర్, పాష కాలనీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉండడం కావున వినియోగదారులు సహకరించాలని ఏఈ వెంకటయ్య పేర్కొన్నారు.

# మిషన్ భగీరథ నీరు వచ్చేనా...

- మిషన్ భగీరథ నీటి సరఫరాల అధికారుల ఉదాసీనత
- దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ట్యాంకు ఉన్న నీళ్లు మాత్రం సున్నా..
- నెలరోజుల నుండి భగీరథ నీరు రావడంలేదని కాలనీవాసుల మండిపాటు
- అధికారులకు చెప్పిన పట్టించుకోని వైనం



వాటర్ పైప్



మిషన్ భగిరథ వాటర్ ట్యాంక్

**దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 07)**: అధికారుల నిర్లక్ష్యంతో కాలనీ వాసులకు త్రాగు నీటి తిప్పలు తప్పడం లేదు. పలు మార్లు నీరు రావడం లేదని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి అవస్థలు కాలనీ వాసులు ఎదుర్కొంటున్నారు. తొంబై వేయిల నీటి నిల్వ సామర్థ్యం గల మిషన్ భగీరథ ట్యాంక్ ఉన్నప్పటికి సుమారుగా యాభై నుండి అరవై కుటుంబాలు ఈ ట్యాంక్ ద్వారా భగీరథ నీటిని వాడుకుంటున్నారు. గత ముప్పై రోజుల నుండి ఒక చుక్క నీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు ఎందుకు రావడం లేదని మిషన్ భగీరథ వాటర్ మ్యాన్‌ను ప్రశ్నిస్తే మీ ట్యాంక్‌కు నీళ్లు ఎక్కించే పైప్ చిన్నదిగా ఉందని, అందుకే నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నా యని చెబుతున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలు గా అదే పైప్ లైన్ నుంచి ట్యాంకు కు నీటిని సరఫరా చేస్తూ ప్రజలకు నీటిని అందించినప్పటికీ, ప్రస్తుతం అదే ట్యాంకుకు ఎందుకు ఎక్కడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే కాలనీవాసులకు నీటి సరఫరా జరగడంలేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**నెలరోజుల నుండి నీరు రావడం లేదు**
**: జాకటి వెంకటయ్య**



కాలనీలో గత నెల రోజుల నుండి నీటి చుక్క కూడా రావడం లేదు. 40 నుండి 90 వేల నీటి సామర్థ్యం గల ట్యాంకు ఉన్నప్పటికీ వాటికి నీరు ఎక్కించడంలో అధికారులు ఉదాసీనత వహిస్తున్నారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న ఒక గ్రామ పంచాయతీ బోరు నుంచి నీటిని తెచ్చుకొని సర్దుబాటు చేసుకుంటున్నామని ఆ బోరు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఉడుతుందో తెలియని పరిస్థితి.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లాం...**
**: చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి**



ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఏఈ, డిఈ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తావని చెప్పారు. కాలనీవాసుల సమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకుంటాను.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మారుతి కిరణ్ బూనేటి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): పరిగి మండలం పేట మాదారం గ్రామ బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి సోదరి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను బీజేపీ పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి ఆంజనేయులు, జాజుల అనిల్, బీజేపీ వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నక్కల్ వెంకటయ్య, బీజేపీ పరిగి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి యువ నాయకులు నరసింహ, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బీజేవైఎం నాయకులు వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న సీజైన వాహనాల వేలం పాట

- జిల్లా రవాణా శాఖ అధికారి పి .వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07): జిల్లాలో వివిధ కేసుల సందర్భంగా సీజ్ చేసిన పలు వాహనాలను డిసెంబర్ 2 వతేదీ నాడు వేలం వేస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి పి .వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో చాలా రోజుల నుండి వివిధ కారణాల వల్ల సీజ్ చేసిన వాహనాలకు డిసెంబర్ 2వ తేది నాడు బహిరంగ వేలం ద్వార విక్రయినీ చనునట్లు తెలిపారు. వేలములో పాల్గొనదలచినవారు దరకాస్తుకు రూ.500లు డిపాజిట్‌కు రూ.1000లు నగదు చెల్లించాలని, పూర్తి వివరాల కోసము జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయాన్ని, లేదా ఫోన్ నెంబర్ 9848528441.. సంప్రదించాలని అయన తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యం

**మొదటిపేజీ తరువాయి...**

గత ఎన్నికల్లో జరిగిన లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత స్వచ్ఛమైన ఎన్నికలను నిర్వహించేందుకు మార్గదర్శకాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా, ప్రత్యేక సమ్మరీ రివిజన్ నిర్వహణకు తన నియామకాన్ని పేర్కొంటూ, దశలవారీగా ఈ రివిజన్‌ను చేపడతామని స్పష్టం చేశారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో 2,435 పోలింగ్ బూతులున్నప్పటికీ, ఓటింగ్ శాతం తక్కువగా ఉందని, ఈ శాతాన్ని పెంచాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ మేరకు, జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే ఓటింగ్ శాతం పెరుగుతుందని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అన్ని సవరణలను సకాలంలో అప్డేట్ చేస్తూ ఓటరు జాబితాను శుద్ధి చేయాలని కోరారు. డిసెంబర్ నాటికి పెండింగ్‌లో ఉన్న 6,642 సవరణలను పూర్తి చేయాలని, ప్రతి గ్రామీణ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి, ఓటరు నమోదు కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు.

**జీహెచ్ ఎంసి పరిధిలో జనాభా అధికత – ఓటర్ శాతం పై ప్రభావం**

జిల్లా కలెక్టరు గౌతం పొట్రు మాట్లాడుతూ, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో 60% జిహెచ్‌ఎంసి పరిధిలో ఉందని, జనాభా అధికంగా ఉండటం వల్ల ఓటరు శాతం తగ్గుతున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో సాఫ్ట్‌వేర్ సమస్యలను ఎన్నికల కమిషన్ పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఓటర్లు స్థాన మార్పులు చేసినప్పుడు ఫారం– 8లో నమోదు చేయవలసి ఉంటుందని, బిఎల్‌ఎల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా ఎన్నికల పరిశీలకులు రహమ్మత్ అలీ, కలెక్టర్ గౌతం పొట్రూ

**ఓటర్ లిస్టు లోపాల పరిష్కారం – కుటుంబాలకు ఒకే బూత్ కేటాయింపు**

ఎంఎల్ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆన్‌లైన్‌లో కొత్తగా నమోదు చేసుకోవడంలో సాఫ్ట్‌వేర్ సమస్యలు ఉన్నాయని, ఓటర్ లిస్టులో ఒకే కుటుంబానికి వేర్వేరు బూతులు కేటాయించడంతో ఓటింగ్ శాతం తగ్గుతోందని చెప్పారు. బిఎల్ఒ ల రెమ్యూనరేషన్ పెంచాలని మరియు హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులకు నమోదు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓ సైదులు, స్వీప్ అధికారి సాంబశివరావు, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటర్గా నమోదు చేసుకోవాలి

- కుల్కచర్ల తహసీల్దార్ మురళీధర్



అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 07): 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేర్లు నమోదు కాని యువతీ యువకులు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల తహసీల్దార్ మురళీధర్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామ పంచాయతీలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ఓటు హక్కు పొందేందుకు నవంబర్ 28 లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ఏపీఎం శోభ, పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ...

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. చెంచుపల్లిలోని భూముల సమస్యలను క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాసు పుస్తకాల సమస్యలు, ఇతర ఎలాంటి భూమి సమస్యలు ఉన్న రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకుపోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. గ్రామంలో విద్యుత్తు తీగలు పూర్తిగా కిందికి వేలాడుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా... వెంటనే స్పందించిన కలెక్టర్ విద్యుత్తు తీగలను సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్, మామ్ పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆల్ఫాబెట్స్, నంబరింగ్ గురించి పిల్లలను అడిగి కలెక్టర్ చదివించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ తాసిల్దార్ భరత్, ఎంపీడీవో పాండు, ఎంపీఓ సుందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, టిఏ సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సర్వేకు ప్రజలు సహకరించేలా అవగాహన కార్యక్రమాలు - కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 07) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోయే సర్వేను విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. గురువారం కార్పోరేషన్‌పరిధిలోని 18 వ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీ, 14 వ డివిజన్ ఇంద్రారెడ్డి కాలనీ, 16 వ డివిజన్ కపిలానగర్ కాలనీలలో డోర్ టూ డోర్ స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ శరత్ చంద్ర హాజరై స్టిక్కరింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సర్వేను ప్రజల సహకారంతో విజయవంతమయ్యేలా చొరవ చూపుతున్నామన్నారు. అందులో భాగంగా అవగాహన కల్పించేందుకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అవగాహన కల్పించడం ద్వారా సర్వే చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తవని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ ఎండీ నయీం, పి.చంద్రశేఖర్, మానస తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛట్ పూజ వేడుకలు

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక పూజలు



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (నవంబరు 07) : షాద్‌నగర్ పట్టణంలో ఛట్ పూజ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తర భారతీయులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజల ఫలితంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్ చింటు, నాయకులు పిల్లి శేఖర్, చెట్ల నరసింహ్మా, అడ్డు, రవి యాదవ్, గుండు అశోక్, జూపల్లి శంకర్, గుడ్డు యాదవ్, బాబగోరీ, నవీన్, చెర్క శివ, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీనివాస్, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆవరణలో కంపచెట్ల తొలగింపు




ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 07): ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టే ఇందిరమ్మ మోడల్ గృహం నిర్మాణ నేపథ్యంలో మండల పరిషత్‌లోని శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల చుట్టుపక్కల పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలను గురువారం తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కుసుమమాధురి మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ సహకారంతో జెసిబి సహాయంతో ఇందిరమ్మ మోడల్ గృహ స్థలంతో పాటు చుట్టుపక్కల కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి : జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

### ★ఇంటింటి స్టిక్కరింగ్‌ను విధానాన్ని పరిశీలించిన సీఈవో





కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 07): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను ఎన్యూమరేటర్లు పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి సూచించారు. గురువారం కందుకూరు మండలంలోని సరస్వతిగూడ, లేమూర్, కొత్తూరు గ్రామాలలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వేను సీఈవో అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సర్వేకు ప్రజలు అందుబాటులో ఉంటూ అన్ని వివరాలతో సిద్దంగా ఉండాలని అన్నారు. సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సరైనా సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వే ఫారంలో ఎన్యూమరేటర్లు తప్పులు లేకుండా పారదర్శకంగా నింపాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో గీత,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలి : డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 07): తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాలకు సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సర్వేను సమర్ధవంతంగా నిర్వహించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో సర్వే స్టిక్కర్లు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కులగణనకు సంబంధించిన సర్వేలో ప్రతి ఒక్కరు తమ యొక్క వివరాలను వివరించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య , నాయకులు మంకి శ్రీను, భరత్ కుమార్, రమేష్, సర్వే ఎన్యుమరేటర్ నందివర్ధన్, మహబూబ్ అలీ, మహేష్ కృష్ణ , రమేష్ వెంకటేష్ , చెన్నయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సప్పగూడలో జీమ్స్ వైద్యకళాశాల వారిచే ఉచిత వైద్య శిబిరం






నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో గురువారం ముచ్చింతల్ జీమ్స్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల, వైద్యశాల వారి ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి పై అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ-డయాబెటిక్, డయాబెటిక్ ఉన్నవారికి ఉచితంగా స్క్రీనింగ్ నిర్వహించి 60మందికి మందులు అందజేశారు. అదేవిధంగా రోగి ప్రీడయాబెటిక్ దశలో ఉంటే దానిని ఎలా నివారించాలో డాక్టర్ విరాజ్ కుమార్ అవగాహన కల్పించారు. అంతకుముందు జీమ్స్ డాక్టర్ల బృందం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, వైద్యశాల డాక్టర్ గీతి, డాక్టర్ దివ్య, జిమ్స్ పిజి డాక్టర్లు, , స్థానికులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చాట్ పూజ కార్యక్రమంలో పాలుగోన్నా

### రాజేంద్రనగర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా కొత్తచెరువు ప్రాంతం ఉత్తర భారత సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాట్ పూజ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ప్రజలందరికీ ఛట్ పూజ శుభాకంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి యొక్క ఆరవ రూపం మరియు సూర్య సోదరి అయిన ఛతీ మైయాను పండుగ సమయంలో పూజిస్తారు. ఇది దీపావళి లేదా తిహార్ తర్వాత ఆరు రోజుల తర్వాత, హిందూ క్యాలెండర్ ( విక్రమ్ సంవత్ )లో కార్తీక మాసం అక్టోబర్ లేదా నవంబర్ ఆరవ రోజున జరుపుకుంటారు , అందుకే దీనిని సూర్య షష్టి వ్రత అని పిలుస్తారు. మూడు రాత్రులు మరియు నాలుగు పగళ్లు ఆచారాలు పాటించబడతాయి. వాటిలో పవిత్ర



స్నానం, ఉపవాసం మరియు నీరు త్రాగడం వ్రతంగా నీటిలో నిలబడి సూర్యోదయం మరియు అస్తమించే సమయానికి ప్రసాదం (ప్రార్థన నైవేద్యాలు) మరియు అర్ఘ్యం వంటివి ఉన్నాయి. కొంతమంది భక్తులు నదీతీరం వైపు వెళ్ళేటప్పుడు సాష్టాంగ ప్రణామం కూడా చేస్తారు. ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని కూడా భాగస్వాములు చేసినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి

- కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర
- కుల్కచర్ల మండల కేంద్రంలో,సాల్వీడ్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో, మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఎస్ఓ బాబు మోహన్, ఆర్డీవో వాసుచంద్ర తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల


సాల్వీడ్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న నాయకులు

మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని,ధాన్యం ప్రక్రియను సజావుగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.రైతులు దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకోవద్దని అన్నారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ ఎ రకం 2320 రూపాయలు, గ్రేడ్ బి రకం 2300 రూపాయలకు కొనుగోలు చేస్తారని, రైతులు ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టి తాలు లేకుండా తీసుకురావాలని సూచించారు. మండల అధికారులు ధాన్యం కొనుగోలులో సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, తహసీల్దార్ మురళీధర్, ఎపిఎం శోభా రాణి, మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు గాదె. లక్ష్మి, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి,మాజీ ఎంపీటీసీ ఆనందం, కొండయ్య గౌడ్,మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్,సీనియర్ నాయకులు టి.రాంచంద్రయ్య, మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్, బాల్ రెడ్డి,సిసి వెంకటయ్య, ఎఈవో బాబు, కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది జాప్యంతో మారుతున్న స్లాబ్ రేట్


TGSPDCL
ELECTRICITY BILL CUM NOTICE
Dt: 06/11/2024 Time: 10:51
Bill No: 414 MRID: 76600
ERO: TANDOOR(319)
Sec: KODANGAL
SC No. 00101 04011
USC No. 111255199
Name: SMT KALPANNA
Addr: 1-1/5/4 BUSTAND KODANGAL
Cat 2B Non-Domestic Ph: 1
Contracted Load 2.00 KW
Meter No. 03715939(IR) MF: 1.0

| | Date | Sts | KWH |
|---|---|---|---|
| Present | 06/11/24 | 01 | 5704 |
| Previous | 03/10/24 | 01 | 5602 |

Units: 102 Days: 34
Recorded MD: 0.0

| | |
|---|---|
| Energy Charges | 867.00 |
| Fixed Charges | 140.00 |
| Customer Charges | 90.00 |
| Electricity Duty | 6.12 |
| Interest on ED | 0.02 |
| Surcharge | 150.00 |
| ACD Surcharge | 0.00 |
| FSA/FCA Charges | 0.00 |
| Interest on SD | -0.00 |
| Adjustment | 0.00 |
| Loss/Gain | -0.14 |
| Bill Amount | 1253.00 |
| Arrears: | |
| Arrears as on 31-03-2024: | 0.00 |
| Arrears after 01-04-2024: | 0.00 |
| ACD Due | 0.00 |
| Total Due | 1253.00 |
| MATS Amount | 0.00 |
| Due Date | 20-Nov-2024 |
| Disc Date | 04-Dec-2024 |
| Last Paid Date | 23-10-2024 |
| AE Mobile No | 9440813470 |
| AAO Mobile No | 9440814039 |

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 7): ప్రతీ నెలా నిర్దిష్ట తేదికే (30 రోజులకు) మీటర్ రీడింగ్ నమోదు చేయాలి..కానీ అధికారుల పర్యవేక్షణ లోపం, సిబ్బంది నిర్లక్ష్యంతో రెండు మూడు రోజులు ఆలస్యంగా మీటర్ రీడింగ్ నమోదు చేస్తున్నారని కొడంగల్ పట్టణానికి చెందిన విద్యుత్ వినియోగదారులు సంజీవరెడ్డి తదితరులు వాపోయారు. దీంతో స్లాబ్ రేట్ మారిపోయి విద్యుత్ బిల్లు రెట్టింపు స్థాయిలో జారీ అవుతుండటంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. స్లాబ్‌రేట్ మార్చి బిల్లులు రెట్టింపు స్థాయిలో జారీ చేసి వంద శాతం రెవెన్యూ కలెక్షన్ నమోదైనట్లు రికార్డుల్లో చూపిస్తున్నారనే ఆరోపణలు


సంజీవరెడ్డి, కొడంగల్

వెలువడుతున్నాయి. కొడంగల్ పట్టణంలోని ఎంఎస్ రెడ్డి కమ్యూనికేషన్స్‌కు చెందిన దుకాణ యజమాని సంజీవరెడ్డి విద్యుత్ కనెక్షన్ నెలవారీ బిల్లును నవంబరు 6వ తేదిన జారీ చేశారు. ప్రివియస్ బిల్లు 5602 ఉంటే ప్రజెంట్ బిల్లు 5704 గా చూపించారు. అదే విధంగా 34 రోజులకు బిల్లు తీసి వంద యూనిట్లు దాటేలా చేయడంతో స్లాబ్ మారి బిల్లు ఆమాంతం పెరిగిందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రతీ నెలా నిర్ధిష్ట తేదికే మీటర్ రీడింగ్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం ప్రతిష్ట త్మకంగా చేపట్టిన

# ఇంటింటి సర్వేకు అందరు సహకరించాలి

- ఈ సర్వేతో ప్రతి ఒక్కరికి ఎంతో మేలు జరుగుతుంది
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి


తాండూరు లో జరిగిన సర్వేలో పాల్గొన్నా ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ట త్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కు ప్రతి ఒక్కరూ సహకరించాలి, ఈ సర్వే తో అందరికీ ఎంతో మేలు జరుగుతుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఇంటింటి సర్వే కార్యక్రమం లో భాగంగా గురువారం నాడు తాండూరు టౌన్ లోని 27వ వార్డులో జరిగిన కార్యక్రమం లో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సర్వే ఎంతో గొప్పదని ఇది దేశంలోనే ప్రతమం అని అన్నారు. ఈ సర్వే లో వెళ్ళడైన వివరాలు ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగం పడుతాయి అని ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవడానికి ఎంతో ఉపాయే గా పడుతుంది అన్నారు. ఈ సర్వే తో ఎన్నో పథకాలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చెర్మన్ స్వప్న, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, అభిబ్ లాల, బంటు వేణుగోపాల్, నర్సిములు, తో పాటు కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తాండూరు మార్కెట్ కమిటీ నూతన నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- నాణ్యత పాటించాలి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః తాండూరు మార్కెట్ కమిటీ నూతన భవన నిర్మాణం పనులను వేగవంతంగా సాగించాలి అని, పనుల్లో నాణ్యత పాటించాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలో ని హైదరాబాద్ రోడ్ మార్గంలో నిర్మాణం అవుతున్న పనులను గురువారం నాడు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, తో పాటు పలువురు నేతలతో కలిసి పరిశీలించారు పనుల్లో నాణ్యత ఉండాలి అని ఎలాంటి అశ్రద్ధ చేయకుండా పనులను వేగవంతంగా కొనసాగించాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులు సాగిస్తున్న కాంట్రాక్టర్ తో ఎమ్మెల్యే మాట్లాడుతూ వివరాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు దార సింగ్, ఉత్తమ్ చందు, బంటు వేణుగోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, మల్లేషం, తదితరులు ఉన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్


సమగ్ర సర్వే పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వే తీరును ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమగ్ర కుటుంబ సర్వే సక్రమంగా జరిగేందుకు వీలుగా ఎన్యూమరేటర్ ఆయా కుటుంబం దగ్గరికి వచ్చినప్పుడు అవసరమైన డాక్యుమెంట్లు దగ్గర బెట్టుకొని సరియైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఆయన వెంట ఆర్డీవో వాసుచంద్ర, డిఎస్ఓ బాబు మోహన్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, తహసీల్దార్ మురళీధర్, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, బిఎస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరిశోధనలో కొడంగల్ వాసికి డాక్టరేట్



డాక్టరేట్ పట్టాను అందుకున్న డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీ

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 7): పట్టుదల ఉంటే ఎన్ని అడ్డంకులు వచ్చినా.. లక్ష్యాన్ని చేరుకోవచ్చునని నిరూపించాడు డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీ. కొడంగల్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీ హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్, ఐఐసీటీలో సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ అవిజిత్ జానా పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. క్యాన్సర్ థెరప్యూటిక్స్‌లో ప్రాథమిక పరిశోధన, క్లినికల్ అప్లికేషన్ మధ్య అంతర్యాన్ని తగ్గించగల సామర్థ్యాన్ని గుర్తించినందుకు తనకు డాక్టరేట్ పట్టాను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తోటి స్నేహితులు డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీని అభినందించారు.

# ఆస్థికొరకు కన్న కొడుకునే కడతేర్చిన తండ్రి, సోదరుడు

▶▶ జల్సాలకు అలవాటుపడి భూమి, ఆస్తిలో వాటా పంచాలని తరుచు తగవుపడుతుండడంతో గతనెల 13న పెద్ద కొడుకుతో కలిసి చిన్న కొడుకు హత్య

▶▶ మృతదేహాన్ని గుట్టుగా వ్యవసాయ పొలం వద్ద గోతిలో పూడ్చివేత ▶▶ 24రోజుల తర్వాత విషయం బయటికి పొక్కడంతో ఈనెల 6న మాడ్గుల పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన నిందితులు ▶▶ గురువారం జెసిబి సహాయంతో మృతదేహం వెలికితీసి తహసీల్దార్ సమక్షంలో పంచనామా

▶▶ కేసు దర్యాప్తులో భాగంగా ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించిన సి.ఐ జగదీష్



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 07): జల్సాలకు అలవాటుపడి భూమిలో, ఆస్తిలో వాటాలు పంచాలని తరుచు గొడవపడుతున్నాడన్న నెపంతో కనిపెంచిన తండ్రి తన పెద్ద కొడుకుతో కలిసి చిన్నకొడుకును కిరాతకంగా హతమార్చిన ఘటన మాడ్గుల మండలం గుడితాండలో ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు, మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ కథనం మేరకు మండల పరిధి గుడితాండకు చెందిన రాత్లావత్ లక్ష్మణ్‌నాయక్‌కు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తేలు ఉన్నారు. పెద్ద కొడుకు రాత్లావత్ నరేష్,, చిన్న కొడుకు రాత్లావత్ సురేష్ (28)లు హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలోని వాంబే క్వార్టర్‌లో నివాసముంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటారు. కాగా జల్సాలకు అలవాటుపడి చిన్న కొడుకు సురేష్ గతకొంత కాలంగా తనకు భూమిలో, ఆస్తిలో వాటా పంచాలని తండ్రి, కుటుంబీకులతో తరుచు గొడవపడేవాడని, దీంతో అతని చేష్టలతో విసుగుచెందిన తండ్రి లక్ష్మన్‌నాయక్ తన చిన్న కొడుకును హతమార్చలని పథకం పన్ని గత నెల 11న గుడితాండకు చిన్నకొడుకు రాగా దసరా పండుగ అనంతరం గతనెల 13న అర్ధరాత్రి మధ్యం మత్తులో ఉన్న చిన్నకొడుకు సురేష్‌పై మాంసం కట్‌చేసే కత్తితో దాడిచేసి హతమార్చిన అనంతరం మృతదేహాన్ని ఆటోలో వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్ళి స్థంభం కొరకు తీసిన గోతిలో పూడ్చి ఎవరికి అనుమానం రాకుండా తండ్రి లక్ష్మణ్‌నాయక్, పెద్ద కొడుకు నరేష్‌లు హైదరాబాదుకు వెళ్ళినట్లు తెలిపారు. కాగా విషయం ఆలస్యంగా బయటికి పొక్కడంతో ఈనెల 6న తండ్రి లక్ష్మణ్‌నాయక్, పెద్ద కొడుకు నరేష్‌లు మాడ్గుల పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయి సురేష్‌ను హత్యచేసినట్లు అంగీకరించినట్లు సి.ఐ జగదీష్ తెలిపారు. దీంతో పోలీసులు గురువారం గుడితాండకు చేరుకొని మాడ్గుల తహసీల్ధార్ సమక్షంలో సురేష్ మృతదేహానికి పంచనామా నిర్వహించి నిందితులు లక్ష్మణ్‌నాయక్, నరేష్‌నాయక్‌లను రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ జగదీష్ వెల్లడించారు. కాగా ఆస్తికొరకు కొడుకును కనిపెంచిన తండ్రే హత్యచేసిన ఘటన నియోజకవర్గవ్యాప్తంగా కలకలం రేపింది.



# మంచినీటి రిజర్వాయర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## – కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీకాంత్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 07) : మంచినీటి రిజర్వాయర్లు నిర్మించి నెలలు గడుస్తున్నా ఇంకా వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు జలమండలి అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ, బైరాగిగూడ గ్రామాల్లో కోట్ల రూపాయల నిధులతో లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్లను జలమండలి అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ఆ రిజర్వాయర్ల పనులు ముగిసి కూడా నెలలు గడుస్తున్నా ఇంత వరకు అందుబాటులోకి తీసుకురావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంధంగూడ బైరాగిగూడ గ్రామాల పరిధిలో పదుల సంఖ్యలో కాలనీలలో మంచినీటి సమస్య తీవ్ర స్థాయిలో ఉందన్నారు. ఈ రిజర్వాయర్ల ద్వారా త్వరగా తాగునీటి సరఫరాను ప్రారంభిస్తే ఈ ప్రాంతంలోని ప్రజలకు నీటి సమస్య తీరుతుందని తెలిపారు. జలమండలి అధికారులు త్వరగా ప్రారంభించాలని కోరారు.




# సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

## – కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 07) : తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం సమగ్ర ఇంటింటి సర్వేను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో నిర్వహించేలా చొరవ చూపుతామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ వెల్లడించారు. కార్పోరేషన్ పరిధిలోని వార్డులో పద్మ శ్రీహిల్స్ కాలనీ, కేకే ఫేస్ 3, రాధానగర్ కాలనీలలో డోర్ టూ డోర్ స్టిక్కరింగ్‌లను కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు సమగ్ర ఇంటింటి సర్వేపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సర్వేకు సహకరించి అధికారులు అడి గే వివరాలను తెలియజేయాలన్నారు. ఈ మేరకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు తెలియజేయాలని, తాము ప్రజలు సహకరిస్తామని వివరించారు. ఎన్యుమరేటర్లు సైతం ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, బిల్ కలెక్టర్ ఇమ్రాన్, కాలనీవాసులు కిషోర్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఎన్యుమరేటర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాయమైన సెంట్రల్ లైటింగ్ సిస్టం పై... విచారణ జరపాలని కమిషనర్‌కు వినతిబిజెపి బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 07): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ గ్రామంలో మెయిన్ రోడ్డుపై గతంలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ సిస్టం పాత గ్రామ పంచాయతీ నుండి అల్మాస్గూడ మలుపు వరకు వినాయక ఉత్సవాల సందర్భంగా తీసివేశారని, ఆ తర్వాత సెంటర్ లైటింగ్ కనబడుటలేదని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో పాటు బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కార్పొరేషన్ కమిషనర్ సరస్వతిని కలిసి విచారణ జరిపించాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... సెంటర్ లైటింగ్ సామాగ్రి ప్రస్తుతం అందుబాటులో ఉందా.. లేదా...? అనే ప్రశ్నగా మిగిలిందని, ఒకవేళ ఉన్నట్లయితే వెంటనే సెంట్రల్ లైటింగ్ను ఏర్పాటు చేయించాలని కోరారు. లేనియెడల కాంట్రాక్టర్ పై పూర్తి విచారణ జరిపించాలని రామకృష్ణారెడ్డి వినతి పత్రంలో పేర్కొన్నారు. బీజేవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్, మల్లెల మహేందర్ కుమార్, శివ,పవన్, తదితరులు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

# ఘనంగా చట్ పూజ వేడుకలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 07):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రజలు గురువారం చట్ పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిహారి,యూపీ ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నచట్ పూజ వేడుకలను తిలకించేందుకు దూడల సుధాకర్ గౌడ్, షేర్ సింగ్ యోగి, దేవా, శివ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చట్ పూజ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం యూపీ, బిహారీలు మాట్లాడుతూ. తమ ఇష్ట దైవమైన గంగాదేవికి, సూర్య భగవానునికి ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత ఈ చట్ పూజ వేడుకలు నిర్వహిస్తామన్నారు. అందుకుగానూ తమ ఇంటి ఆడపడుచులు ఎంతో నిష్టగా ఉపవాసాలు ఉండి, సాంప్రదాయ దుస్తులతో సంధ్యాకాలం సమయమున నది ఒడ్డున గంగమ్మకు, సూర్య భగవానునికి, పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే మరుసటి రోజు ఉదయాన్నే గంగమ్మ ఒడ్డున సూర్య భగవానునికి పూజలు నిర్వహించి,ఉపవాస దీక్షలు విరమింప చేస్తామని తెలిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు జల్ పల్లి, శ్రీరామ కాలనీ, లక్ష్మీగూడా, కాటేదాన్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యూపీ, బిహారి ప్రజలు తరలివచ్చారు.

# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (నవంబరు 07) : ప్రతి మనిషి తమ జీవన విధానంలో ఆధ్యాత్మికతను అలవర్చుకున్నప్పుడే మానసిక ఉల్లాసం కలుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్‌లో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి సంబంధించిన విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో పాటు సేవాభావం కలిగివుండాలని, ఎదుటివారి కష్టనష్టాల్లో పాలు పంచుకొని అందరు ఐకమత్యంతో మెలగాలని కోరారు. ఎంతో మహిళ గల ఫరూఖ్‌నగర్ ఆంజనేయ స్వామి పునః నిర్మాణ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో తాను భాగస్వామ్యం కావడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈనెల 20న ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన, నవగ్రహ, గణపతి హోమం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమృద్ ఖాన్, గంధం ఆనంద్, అప్ప, వీరేశం, ఆకుల సంపత్, మహేందర్, శివరాజ్, జడల గోపాల్, కోట్ల రవికుమార్, వెంకటేష్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే...

మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 07): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు జిఓఎమ్ ఎస్ నెంబర్ 18 ప్రకారం నిర్వహించ తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే అంశాలపై సమగ్ర కుటుంబ సర్వే మణికొండ మున్సిపల్‌లోని మీ వార్డుకు వచ్చే సర్వే ఎన్యుమరేటర్ మరియు సూపర్‌వైజర్‌కి సమాచారానికి సంబంధించిన అన్ని ప్రశ్నలకు సమాదానాలు ఇవ్వాలని మనికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లోని ప్రతి ఒక్క వెల్ఫేర్ ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని, నాయకులు, కార్యకర్తలు పార్టీలతో సంబంధం లేకుండా వ్యవహరించాలని కొరారు.

# ఒక వైపు నాటుడు... మరోవైపు నర్కుడు

- మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో జేసీబీతో భారీగా చెట్ల తొలగింపు
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం
- ప్రతి సారి కొనసాగుతున్న తంతు
- కొమ్మలను కత్తిరించాల్సింది పోయి చెట్లను నరికివేయడం ఏందని ప్రజలు ఆగ్రహం

గత రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం కింద ఏటా లక్షల మొక్కలను నాటి సంరక్షించింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేసింది. హరితహారంకు అవసరం అయ్యే నిధులను వివిధ మార్గాలలో ప్రజల నుంచి వసూలు చేశారు ప్రస్తుతం సైతం చేస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు జరుగుతుంది. కొన్ని చోట్ల నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. మరోవైపు హరితహారం కింద నాటిన మొక్కలను విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుంది అందుకే తొలగించామని పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి చెప్పడం విశేషం.






మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 7) :
గత రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం కింద ఏటా లక్షల మొక్కలను నాటి సంరక్షించింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేసింది ప్రస్తుత ప్రభుత్వం సైతం చేస్తుంది. హరితహారంకు అవసరం అయ్యే నిధులను వివిధ మార్గాల ద్వార ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు జరుగుతోంది. చాలా చోట్ల నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. మరోవైపు హరితహారం కింద నాటిన మొక్కలను విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరాకు ఆటకం అంటూ తొలగిస్తోంది. కొమ్మలను కత్తరించాల్సి ఉండగా ఏకంగా జేసీబీలను పెట్టి నరికివేయడం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యుత్ శాఖకు నిధులను మంజూరు చేస్తోందని పలువురు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.



మొక్కలు నాటడం వాటిని తొలగించే విషయంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే ఈ పరిస్థితితలెత్తుతోంది. హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలు ఏపుగా పెరిగడాన్ని చూసి ఆనందపడాలో..ఈ మొక్కలు విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్నాయని చెప్పి నరికివేయడంతో బాధపడాలో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో హరితహారం కార్యక్రమంలో పెద్ద ఎత్తున రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో మొక్కలను నాటారు. మొక్కలను నాటడంతో పాటు వాటికి కంచెను కూడా ఏర్పాటు చేసి మొక్కలకు నీరు అందించేందుకు ఏర్పాట్లు సైతం చేశారు. ప్రధాన రోడ్డు మార్గాలతో పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లే మార్గాలకు ఇరువైపులా ఈ తరహా మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. చాలా ప్రాంతాలలో అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ఆయా మార్గాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ఇదంతా హరితహారం కార్యక్రమం విజయగాథ. మరోవైపు అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి అందరి దృష్టిని ఆకర్షిస్తుంటే విద్యుత్ శాఖకు మాత్రం రుచించడం లేదు. రోడ్లకు ఇరువైపులా ఉండే విద్యుత్ స్తంభాలు... వైర్లకు ఏపుగా పెరిగిన వృక్షాలు అడ్డుగా వస్తున్నాయంటూ విద్యుత్ శాఖ గగ్గోలు పెడుతోంది. ఈ వృక్షాల కారణంగా పదేపదే విద్యుత అంతరాయాలు రావడం.. ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యుత్ శాఖ పేర్కొంటోంది. రోడ్లకు ఇరువైపులా పెరిగిన వృక్షాలను కత్తరించేందుకు విద్యుత్ శాఖ ప్రతిఏటా వర్షాకాలంకు ముందు చర్యలు చేపడుతుంది. జంగిల్ కట్టింగ్ అని లేదా కొమ్మల కత్తిరింపు అనే పేర్లతో రోడ్లకు ఇరువైపులా ఉండే వృక్షాలను తొలగిస్తున్నారు. ఈ కార్యక్రమంకు గత ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేసి ఏడాది పొడవునా సంరక్షించి పెద్దదిగా చేసిన ప్రస్తుత ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వృక్షాలను కాపాడాల్సిన విద్యుత్ శాఖ వృక్షాల కొమ్మల కత్తిరింపు పేరుతో తొలగించడం గమనార్హం. వృక్షాల తొలగింపు విషయంలో విద్యుత్ శాఖ కఠినంగా ఉంటోంది. గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా చేపట్టే అవెన్యూ ప్లాంటేషన్లో విద్యుత్ శాఖను భాగస్వామ్యం చేస్తే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉండదని తెలుస్తోంది. రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగే మొక్కలు కాకుండా గుబురుగా పెరిగే మొక్కలను ఎంపిక చేసి నాటితే ఎలాంటి ఇబ్బంది ఉండదని పలువురు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఏపుగా పెరిగే మొక్కలు కాకుండా విద్యుత్ శాఖ సూచించే ఎత్తు వరకు పెరిగే మొక్కలను ఎంపిక చేసి నాటితే ఎవరికి సమస్య ఉండదని తెలుస్తోంది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే నాటడం.. నర్కడం జరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

**మార్కెట్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రి వరకు చెట్ల నరికివేత:**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని మార్కెట్ రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ కు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి వరకు రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన చెట్లను గురువారం మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం కింది స్థాయి సిబ్బంది జేసీబీ సహాయంతో దగ్గరుండి చెట్లను తొలగించారు. తొలగించిన చెట్ల వివరాలను మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డిని ఫోన్లో వివరాలు కోరగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయి అని తొలగించాము. మొక్కలకు సంబంధించిన విలువ నేడు (శుక్రవారం) తెలుసుకుని తెలియజేస్తానని తెలిపారు.

# కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

- కీసరగుట్టలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం
- ప్రత్యేక ఏర్పాట్లను చేసిన చైర్మన్ నాగలింగం శర్మ

కీసర,మేజర్ న్యూస్( నవంబర్, 07):కార్తీక మాసం సందర్భంగా గురువారం కీసరగుట్ట దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తుల తాకిడి మధ్య, సాంప్రదాయ బద్ధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతి సంవత్సరం కార్తీక మాసం షష్టి తిథిని పురస్కరించుకుని స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయ అర్చకులు ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం దీపోత్సవం కూడా నిర్వహించబడింది.ఆలయ వర్గాలు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ తాటాకం నాగలింగం శర్మ,ఈవో



కట్టా సుధాకర్ రెడ్డి,వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభము



దోమ, మేజర్న్యూస్ (నవంబర్ 07)౹ దోమమండల పరిధిలోని బొంపల్లి గ్రామము లో దొడ్డ రకం వడ్ల ఐకేపీద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దోమ మండల స్పెషల్ అఫ్పీసర్ హన్మంత్, దోమ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విదంగా వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని ఈ కాలము నుండే సన్న వడ్లకు మన సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన విదంగా 500 రూ బోనస్ కూడా ఇస్తున్నాడు. అని,ప్రతి ఒక్క రైతు తన వడ్లను కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకవచ్చి అమ్ముకోవలని, అమ్మిన రెండు,మూడు రోజుల్లో డబ్బులు మీ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుంది అని,పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ చేయాలని సెంటర్ ఇంచార్జి నర్సింలు కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ సోమలింగము, ఏపీఎం సురేష్, గ్రామస్థులు నర్సింహారెడ్డి, సురేష్, రాములు చంద్రశేఖర్, రాము, బషీర్, మలరెడ్డి, మహేష్, నర్సింలు, మహిళ సంఘం లీడర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి




కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 7): ప్రభుత్వ మద్దతు ధర పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్కుమార్ తెలిపారు. గురువారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నీటూర్ గేటు దగ్గర గల విజయ ఇండస్ట్రీలో సీసీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తిపంటను కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో గ్రేడ్ వన్కు మద్దతు ధర రూ. 7,521, గ్రేడ్-2 రకం రూ. 7471, గ్రేడ్-3 రూ. 7421తో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్గుప్త తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టుపై విషం కక్కితే సహించేది లేదు

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు రెడ్డి శ్రీనివాస్



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 7): నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ విషం కక్కుతున్నారని యూత్ కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం హైదరాబాద్లోని ఓయూలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ను దత్తత తీసుకుంటానని చెప్పిన కేటీఆర్ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని మండిపడారు. కొడంగల్, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో బీడు భూములకు కృష్ణా నీటిని అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్రెడ్డి కృషి చేస్తుంటే కేటీఆర్ ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్ స్పెషల్‌గా చిత్రపటాన్ని గీసిన చిత్ర కళాకారుడు సున్నపు అశోక్


సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం గీసిన కళాకారుడు అశోక్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 07): మండలంలోని యాంకి గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిత్రకారుడు సున్నపు అశోక్ చిత్రకళ సూక్ష్మ చిత్ర కళలలో మంచి నేర్పరి తన కళ నైపుణ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని తను వినూత్నరీతిలో ప్రతిస్పందించారు. సీఎంపై ఆయనకున్న అభిమానాన్ని ప్రత్యేకరీతిలో ప్రదర్శిం చారు. వారం రోజులపాటు శ్రమించి పలు రూపలలో సీఎం చిత్తరువులను గీసి ప్రత్యేకంగా తీర్చిదిద్ది తన అభిమాన నాయకుడి విలక్షణతను ఘనంగా చాటిచెప్పారు. 'కొడంగల్‌లో మొదటి సారిగా ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించిన నాటి నుండే అశోక్ రేవంత్ రెడ్డి వీరాభిమానిగా పేరు గంచుకున్న. సీఎం. బర్త్ డే సందర్భంగా బ్లాక్, బ్లు పెన్నులతో కచ్చిబిచ్చి గీతలతో సహజసిద్ధంగా వేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రాలు గీసి అందరి దృష్టినీ ఆకర్షించుకున్నాడు.పెన్నులతో బొమ్మల గీయడం అంటే అంత సులువైన పని కాదు రూపాంతరానికి తగ్గట్టుగా ఒక్కొక్క అనువైన రేఖలను గీయాలి జర తప్పు పోతే తుడపి వేయడానికి రాదు ఎంతో ఓపికతో జాగ్రత్తగా బొమ్మని పూర్తి చేయాల్సి గా ఉంటుందాని సీఎం హోదాలో మొదటి బర్త్ డే సందర్భంగా స్పెషల్ గా ఈ బొమ్మలు గీసినట్టు అశోక్ తెలిపారు. ఈ చిత్రాలను చూసిన పలువురు స్థానికులు అశోక్ ను



అభినందిస్తూ ఈ యువకుడు చిత్రకళలో ప్రతిభను కనబరుస్తూ ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తెస్తున్నారు అతడి ప్రతిభను నిరూపించుకునే అవకాశాల కోసం ఎదురు చూస్తున్నాడు అతడు చాలా బీద కుటుంబానికి చెందినవాడు ఉన్నత అధికారులు దృష్టి సారించి అతడి కళను గుర్తించి ఆర్థిక పరిస్థితులను నిలదొక్కుకునేలా ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

# చాట్ పూజ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) ఉత్తర్ రాష్ట్ర ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్ బీహార్ జార?ండ్ రాష్ట్ర ప్రజలు కార్తీక మాసంలో నిర్వహించే పూజా వేడుకల్లో రాజేంద్రనగర్ పత్తి కుంట వద్ద జరిగిన చాట్ పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ చాట్ పూజ విశిష్టతను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తర రాష్ట్ర ప్రజలు చేసుకునే అతి పవిత్రమైన చాట్ పూజలో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచానికి వెలుగు ప్రసాదించే ఆ సూర్యభగవానున్ని ప్రార్థించడమే చాట్ పూజ ప్రత్యేకత అని తెలిపారు.

# 7వ డివిజన్ టీచర్స్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం


టీచర్స్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులు.

బాలాపూర్ మేజర్ న్యూస్ ( నవంబర్ 07): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ ఏడవ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సమక్షంలో టీచర్స్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కాంట్రాక్టర్లు రోడ్డు కు వేసే నాణ్యత ప్రమాణాలు ఉండేటట్లు చూడాలని సూచించారు. తర్వగతిగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు దడిగ శంకర్,కార్పొరేషన్ అధికారులు, ఏ ఈ వినిల్ గౌడ్,రామిడి వీర కర్ణ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

## • షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 07): భక్తిభావాలు, దైవచింతనలతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. కొత్తూర్ మండలం వైఎం తాండలో గురువారం నూతనంగా చేపట్టే లింగ బసవేశ్వరస్వామి, హనుమాన్ దేవాలయాల భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కొత్తూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, ఎస్.బి పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి , నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ , వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వీర్లపల్లిని నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



# నేడు మేగా రక్తదాన శిభిరం

## • పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్‌వి ఫౌండేషన్ అధినేత తుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 08): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట కార్పోరేషన్ల పరిధిలో నగర కాంగ్రెస్ పార్టీ, రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1.00 ల వరకు మెగా రక్తదాన శిబిరం కొనసాగుతుందని పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ అధినేత తుంగతుర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిదులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి. నాయకులు హరివర్ధన్ రెడ్డి. నక్కా ప్రభాకర్ గౌడ్, జంటకార్పోరేషన్ల మేయర్లు. డిప్యూటి మేయర్లు. కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సిహా రెడ్డి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు. ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పేర్కొన్నారు.

# ఈ నెల 17, 18న గ్రూప్-3 పరీక్షలు

## • మేడ్చల్ జిల్లాలో పరీక్ష రాయనున్న 65,361 మంది అభ్యర్థులు • 115 పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు • హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు • మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలు ఈ నెల 17 మరియు 18 తేదీలలో జరగనున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 65,361 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నారు, వీరి కోసం 115 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ వెల్లడించారు.

**పరీక్షల టైమింగ్స్:**

పరీక్షలు రెండు సెషన్లలో నిర్వహించబడతాయి. పేపర్-1 ఉదయం 10:00 నుండి 12:30 వరకు, పేపర్-2 మధ్యాహ్నం 3:00 నుండి 5:30 వరకు జరగనుంది. 18న పేపర్-3 ఉదయం 10:00 నుండి 12:30 వరకు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు నవంబర్ 10వ తేదీ నుండి టిఎస్ పి ఎస్సీ వెబ్‌సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**పరీక్షా కేంద్రం ప్రవేశం మరియు గేట్ల మూసివేత:**

పరీక్ష రోజు అభ్యర్థులను ఉదయం 8:30 నుండి ముందస్తు సెషన్‌కు, మధ్యాహ్నం 1:30 నుండి మధ్యాహ్న సెషన్‌కు అనుమతిస్తారు. ఉదయం సెషన్ గేట్లు 9:30కి, మధ్యాహ్నం 2:30కి మూసివేయబడతాయి. గేట్లు మూసిన తరువాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదు.



**తదుపరి సూచనలు:**

అభ్యర్థులు మొదటి సెషన్‌కు ఉపయోగించిన హాల్ టిక్కెట్ కాపీని మిగిలిన సెషన్‌లకు ఉపయోగించాలని, తుది ఎంపిక వరకు హాల్ టిక్కెట్ మరియు ప్రశ్నా పత్రాలను భద్రపరచుకోవాలని సూచించారు.

**సాంకేతిక సహాయం కోసం:**

ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైన సందర్భంలో, టి.జి పి.ఎస్.సి టెక్నికల్ హెల్ప్ డెస్క్‌కు 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు కాల్ చేయవచ్చు లేదా జ్భిజూఇట్భబజుఃబిబఇబఇ.ఐనీల.తిని కు ఇమెయిల్ చేయవచ్చు. హెల్ప్ డెస్క్ పనిగంటలు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు మరియు మధ్యాహ్నం 1:30 నుండి సాయంత్రం 5:00 వరకు అందుబాటులో ఉంటాయి.

## న్యూ పద్మనగర్ కాలనీలోసీసీ రోడ్ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలోనీ యాదగిరి నగర్ ,న్యూ పద్మనగర్ కాలనీలలోఇంటర్నల్ సిసి రోడ్ సుమారు 55 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే సిసి రోడ్డు పనులను జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...చంపాపేట్ డివిజన్లో దశలవారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ అధికారులను కోరారు. కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తో చంపాపేట్ డివిజన్ యాదగిరి నగర్ కాలనీ న్యూ పద్మనగర్ కాలనీకి నిధులు వస్తున్నందుకు కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మనగర్ కాలనీ అధ్యక్షులు జయవర్ధన్ రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, న్యూ పద్మనగర్ కాలనీవాసులు శ్రీనివాస్ రావు, శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్ సుమిత్ సింగ్ వేణు గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బిజెపి నాయకత్వాన్ని బలపరచాలి మాధవరం కాంతారావు

### కూకట్ పల్లిలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో కృషి చేస్తుందని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. గురువారం అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వివేక్ నగర్ బస్తీ నందు నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై సభ్యత్వ నమోదు తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సవంలా జరుగుతుందని తెలిపారు. భాజపా అభిమానులు, మద్దతుదారులతో పాటు సామాన్యులు సైతం పార్టీ మెంబర్షిప్ తీసుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో నింపుతుందని అన్నారు. కాగా అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే యాభై వేలు పై చిలుకు సభ్యత్వాలను పూర్తి చేసామని అన్నారు. అదేవిధంగా నిర్ణీత సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. 88 00 00 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్ లో వివరాలు జతపరచి బీజేపీ సభ్యత్వం సులువుగా పొందవచ్చని తెలిపారు. ఒకవేళ స్మార్ట్ ఫోన్ లేకుంటే, స్థానిక బీజేపీ కార్యకర్త అందించే పేపర్ ఫాంలో సమాచారాన్ని నింపి పార్టీ సభ్యులుగా పొందే సదుపాయం ఉందని తెలిపారు. మోది వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతుగా ప్రతిఒక్కరూ భాజపా సభ్యులుగా చేరాలని కోరారు. దేశంలో బిజెపి నాయకత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనీల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, చందు, సాయి, లహరి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని భద్రత మరియు నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత : వై. నాగి రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఫార్మా ఇండస్ట్రీ కోసం ఫైర్, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ అండ్ ఆటోమేషన్ (ఫెసా) పై రెండు రోజుల జాతీయ సెమినార్, ఈ అంశంపై భారతదేశంలోనే అతిపెద్ద సెమినార్ గురువారం ఉదయం నగరంలోని హెచ్ఐసిసిలో ప్రారంభమైంది.

సెమినార్‌ను గౌరవ అతిథి శ్రీ వై. నాగి రెడ్డి, IPS, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ మరియు ముఖ్య అతిది జయేష్ రంజన్, IAS, Spl తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. తెలంగాణ ప్రభుత్వంలోని ఫ్యాక్టరీస్ డైరెక్టర్ శ్రీ బి. రాజ గోపాలరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు దీనిని ఫైర్ %డ% సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (FSAI) నిర్వహించింది.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఫార్మాలో పారిశ్రామిక భద్రతలో అగ్నిప్రమాదాలు ముఖ్యమన్నారు. గత పదేళ్లలో ఫార్మా పరిశ్రమల్లో 97 భారీ అగ్నిప్రమాదాలు జరగ్గా రూ.93 కోట్ల ఆస్తి నష్టం వాటిల్లింది. నిన్నగాక మొన్న జరిగిన మరో ఘటనలో రూ.30 కోట్ల విలువైన సొత్తు దగ్ధమైందని తెలిపారు.

వివిధ రకాల వాయువులు మరియు రసాయనాల కారణంగా ఔషధ పరిశ్రమలో అగ్నిని నిర్వహించడం కష్టం. తెలంగాణ అగ్నిమాపక సేవా చట్టం 1999. ఈ చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం భవనాలు మరియు ప్రమాదకర పరిశ్రమలు తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ నుండి %చీూజ% (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) పొందవలసి ఉంటుంది. మరొక సెక్షన్, 19 ప్రకారం, స్థాపనలో అగ్నిమాపక వ్యవస్థకు యజమాని లేదా నివాసి బాధ్యత వహిస్తారు.

నేషనల్ బిల్డింగ్ కోడ్ 2016 గురించి ఆయన మాట్లాడారు.ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు ఇతర పరిశ్రమలతో పోలిస్తే అదనపు ప్రమాదాలను కలిగిస్తాయి, ముఖ్యంగా ద్రావకాల వినియోగం మరియు బదిలీ వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. . ఈ పరిశ్రమలోని ప్రమాదాలలో ద్రావకాలు లేదా ధూళిలో మంటలు లేదా పేలుళ్లు ఉంటాయి. క్లీన్‌రూమ్‌లు వంటి అనేక ప్రాంతాలుబీ ప్రయోగశాలలుబీ గిడ్డంగులుబీ యుటిలిటీ/మెకానికల్ సర్వీస్ గదులుబీ కెమికల్ రూమ్‌లు, ఉత్పత్తి ప్రాంతాలపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.రెగ్యులర్ ఫైర్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి అని ఆయన 300 పైగా సభికులనుదేశించి తెలిపారు. ఇది కంపెనీ ప్రయోజనాల దృష్ట్యా స్వచ్ఛందంగా ఉండాలి, అని ఆయన చెప్పారు.రిమోట్ మానిటరింగ్, మెయింటెనెన్స్ మరియు విజిలెన్స్ కోసం మీరు తప్పనిసరిగా సాంకేతికతను ఉపయోగించాలి, అని ఆయన చెప్పారు.అగ్ని భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ నాగి రెడ్డి తెలిపారు.అనంతరం నాగిరెడ్డి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ పరిశ్రమను ఏ రకమైన ప్రమాదాలైనా ఇబ్బంది పెట్టవచ్చునన్నారు. చాలా ఫార్మా కంపెనీలు %జుూ+% మార్గదర్శకాలను పాటించనందుకు అనేక యూరోపియన్ రెగ్యులేటర్‌ల వాచ్‌లిస్ట్‌లో ఉన్నాయి, వాటిని పాటించకుంటే భారత్ నుంచి ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం మానేస్తారు. అలా జరిగితే మీరు మీ వ్యాపార అవకాశాలను పాడు చేసుకుంటారు అన్నారు.

ఫార్మా కంపెనీలతో నా పరస్పర చర్యలలో, వారు ప్రతిభ కొరతను ఎదుర్కొంటున్నారని నేను గమనించాను. FSAI వంటి సంస్థలు సమర్థవంతమైన అగ్ని భద్రత కోసం ఫార్మా పరిశ్రమ యొక్క అటువంటి ఆందోళనలను పరిష్కరించగలవుభాగస్వామ్య నమూనాలో నిర్వహించబడే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీతో అనుబంధం పొందాలని ఎఫ్ఎస్ఏఐని రంజన్ కోరారు. సాంప్రదాయిక పద్ధతుల ద్వారా కాకుండా, అభ్యాసం ద్వారా ఇక్కడ నేర్చుకునే విధానం ఉంటుంది అన్నారు . FSAI కొన్ని సంబంధిత, ఉపయోగకరమైన మరియు అనుకూలీకరించిన కోర్సులను రూపొందించగలదని ఆయన చెప్పారు.గత తెలంగాణ ప్రభుత్వం 20,000 ఎకరాల స్థలంలో ఫార్మా సిటీని ప్రకటించింది, అయితే కొత్త ప్రభుత్వం పది క్లస్టర్లలో ఫార్మా గ్రామాలను వికేంద్రీకరించి ఏర్పాటు చేయాలని కోరుతోంది. ఇక్కడ కూడా %ఖీూా×% డిఫాల్ట్ డిజైన్‌ను సూచించడం ద్వారా సాధ్యమైనంత ఉత్తమమైన అగ్ని భద్రతతో మాకు సహాయపడవచ్చు అన్నారు.

## బాలాజీ తాపీమేస్త్రీ నూతన కార్యవర్గాన్ని సత్కరించిన డిసిసి అధికార ప్రతినిధి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం బాలాజీ తాపీ మేస్త్రీ సంఘం నూతన కార్యవర్గాన్ని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు కాలే శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సిద్దిగారి మహేష్,, గుర్రాల జంగయ్య మల్లేష్ రాములు నర్సింహ్మ, కృష్ణతో పాటు సంఘం సభ్యులకు శ్రీనివాసరెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బాలాజీ తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు, కార్యవర్గం పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పై ఆసక్తిని పెంపొందించే విధంగా టైనీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులను తీర్చిదిద్దుతుంది

**ఉపాధ్యాయురాలు నాగ సీత**



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ ) రాజేంద్రనగర్ అత్తాపూర్ టైనీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు కూలీకుతుబ్ షా స్టేడియం లో ఇంటర్ స్కూల్ కంపిటిషన్ లో పాలుగొని కబ్బాడి కోకో బ్యాడమెంటన్ చెస్ క్యారామ్స్ లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు అని షట్టిల్ లో అక్షయ్ మొదటి బహుమతి పొందాడు అని ప్రతి విద్యార్థుల తల్లీ తండ్రులు ప్రోత్సాహించాలి అని ఉపాధ్యాయురాలు నాగ సీత అన్నారు.

## మొట్టమొదటి జీరో కమీషన్ ఫుడ్ డెలివరీ యాప్ ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు మొట్టమొదటి జీరో కమీషన్ ఫుడ్ డెలివరీ యాప్ అయిన వాయూ ఇప్పుడు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలో ప్రత్యక్షంగా యాక్టివ్ చేయబడుతోంది, ఇది ఫుడ్ డెలివరీ కోసం జీరో కమీషన్ మోడల్‌కు మద్దతును చూపుతున్న రెస్టారెంట్ యజమానులు, ప్రముఖులతో గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌ను ప్రారంభించింది. వాయూ మరియు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓయన్‌డిసి) చొరవతో హైదరాబాద్ లో ఇది 3000ం రెస్టారెంట్‌లతో చురుకుగా నిర్వహించడంతోపాటు, రెస్టారెంట్‌ల కోస ఆర్డర్‌ను ఉత్పత్తి చేయడానికి మరియు అదనపు ఛార్జీలు లేకుండా వినియోగదారులకు సేవలను అందించడానికి ప్రోత్సాహాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రిషి గుప్తా, లీడ్- ఓయన్‌డిసి ఫుడ్ , బెవరేజ్ కేటగిరీ, రోహిత్ షా, హెడ్, ఓయన్‌డిసి వర్టికల్, పేటియం, మరియు భారతదేశపు అతిపెద్ద ఏకీకృత లాజిస్టిక్ భాగస్వామి అయిన పిడ్జ్ సహ వ్యవస్థాపకుడు రుషీల్ మోహన్ వంటి సంబంధిత వాటాదారులందరికీ ప్రాతినిధ్యం వహించే పలువురు ప్రముఖులు ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. హైదరాబాద్ హోటల్స్ ఓనర్స్ కన్ఫెక్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అశోక్ రెడ్డి వారి స్వాగతం పలికారు తెలంగాణా స్టేట్ హోటల్స్ అసోసియేషన్ నగర విభాగం గౌరవ అధ్యఖులు, వాయూ యాప్ తో ఉన్న తమ అసోసియేషన్ గూర్చి వివరించారు. దీని తర్వాత వాయూ యాప్ వ్యవస్థాపకులు మందర్ లాండే మరియు అనిరుధ కోట్‌గిరే సంయుక్త ప్రసంగంలో యాప్‌ను వివరిస్తూ, రెస్టారెంట్ యజమానులు మరియు వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇది ఎలా నిర్మించబడింది అన్న విషయాలను తెలియచేసారు.